



**తరంగాలు**

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**




# మెరుగైన వైద్య సేవలు అందించాలి





**వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే**
**మానవతా దృకృథంతో పనిచేయాలి**
**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, జులై 31,తరంగాలు :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వైద్యాధికాలకు సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,31 జులై, తరంగాలు:** ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.
జిల్లా ముఖ్య ప్రాణాళికాధికారి గోవిందరాజన్, నల్లబెల్లి ఎంపిడిఓ నరసింహమూర్తి, డిఆర్డీఏ అకౌంట్ అధికారి పరమాత్ పదవీ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అధికారులు జిల్లాలో, మండలంలో ప్రధాన శాఖలను నిర్వర్తిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారు విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి అధికారులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. పదవి

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

### తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్



**ఐనవోలు, జులై 31,తరంగాలు** :తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 సందర్భంగా మామునూరు పీటీసీ కి వచ్చిన అభిలాష బిస్త్ హనుమకొండ జిల్లాలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం ఐనవోలు మల్లికార్జున స్వామినిదర్శించుకున్నారు.ముందుగా

## మహిళల అభివృద్ధికి పెద్దపీట

**మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక..**
**మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలి**
**నూతన సఖి కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు,మేయర్ సుధారాణి**



## సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

### ఫిరాయింపులపై సుప్రీం తీర్పును స్వాగతిస్తాం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్, జులై 31,తరంగాలు** :పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు.ఒకపార్టీ బీ-ఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ,త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి తరువాయి) చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు.గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు.రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ



స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్



(మొదటి తరువాయి) ఆలయ అర్చకులు, మధుకర్ శర్మ , నరేష్ శ్రీనివాసు, పూజారులు , ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్ మల్లికార్జున స్వామికి అర్చన,అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయం ఒక్క విశిష్టత గురించి అర్చకులు నరేష్ వివరించడం జరిగిందని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామునూరు బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్ ఆర్ ఐ,







మామునూరు ఏసీపీ వెంకటేష్,పర్వతగిరి సీఐ రాజగోపాల్,ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు పాతర్లపాటి నరేష్ ,నందనం మధు, ఉప్పుల శ్రీనివాస్,దేవేందర్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి పెద్దపీట




హనుమకొండ ప్రతినిధి, జులై 31,తరంగాలు :హన్మకొండ లోని లష్కర్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సఖి కేంద్రం వన్ స్టాప్ సెంటర్ ని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టింది. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుంది. మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అవుతుంది అని అన్నారు.మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలోవరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం



(మొదటి తరువాయి) విరమణ పొందుతున్న అధికారులతో కలిసి గత సంవత్సర కాలంలో జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ విమానాశ్రయం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. వారి సేవలను అధికారులు స్ఫూర్తిగా పదవీ విరమణ ముగింపు కాదని, కొత్త ఆరంభమని, వారు తమ అభిరుచులను కొనసాగించేందుకు ఇదొక అవకాశం అని కలెక్టర్ ఉద్ఘాటించారు. వారి సేవల్లో పొందిన అపార అనుభవం మరియు జ్ఞానాన్ని సమాజ సేవా కు వినియోగించాలని అన్నారు.అనంతరం పదవి విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులను కలెక్టర్, అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మొమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి
# బియ్యం పంపిణీ

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**




**రాయపర్తి, జులై 31,తరంగాలు** :రాయపర్తి మండలం కోలన్ పల్లిలి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరూరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగళ నర్సయ్య, పార్టీ నాయకులు తోట నర్సింగం, పాక్స్ డైరెక్టర్ తోట ఎగనందం,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, వశపాక చిన్న యాకయ్య, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్,స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ అశోక్,ఏవో పరమాత్మల
# సేవలు మరువలేనివి

**ఉద్యోగుల సేవలు చిరస్మరణీయంగా ఉండాలి డిఆర్డిఏ జిల్లా అధికారి కౌసల్య దేవి**









**వరంగల్ ప్రతినిధి, జులై 31,తరంగాలు:** ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటాయని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఏవో పరమాత్మ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గడ్డి అశోక్ లతోపాటు జిల్లా నుండి బదిలీపై వెల్లిన నలుగురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను, 11 మంది ఏపీఎం లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కంసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని, అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో కలిసి, పూలమాలలు శాలువులతో ఘనంగా సత్కరించి మెమోటోలను అందజేశారు. పదవి విరమణ పొందిన ఏవో పరమాత్మ, సిసి అశోక్ లు ఆయురారోగ్యాలతో కలిగి ఉండి, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. వీరిరువురు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెర్ప్ ఏ పీ డి రేణుకాదేవి, డిఆర్డిఎ సూపర్డెంట్ భవాని, కార్యక్రమ నిర్వాహకులు రమేష్, గోలి కొమరయ్య కుమార్, రవి ధర్మేందర్ సుధాకర్ విజయ్, సన్మాన గ్రహీతలు డిపిఎంలు దయాకర్, అనిత, సరిత, నీలవేణి లతోపాటు డీపీఎంలు రేవతి, దాసు, అనిల్, వరలక్ష్మి, శంకర్, వివిధ మండలాల ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# వికలాంగుడికి చేయూత

**రూ.3వేలు అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**






**రాయపర్తి, జులై 31, తరంగాలు:**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగుడికి ఆర్థిక సహాయం అందజేసి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత నిచ్చారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలో వికలాంగుడు అయిన బరిగేల సమ్మయ్య తన వద్ద ఉన్న ట్రై సైకిల్ బ్యాటరీ రిపేర్ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయంను వారికి అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు వశపాక చిన్న యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో
# సమస్యలను పరిష్కరించాలి




**విద్యార్థులకు బెడ్ షీట్లు తక్షణమే పంపిణీ చేయాలి**
**ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




**వరంగల్ ప్రతినిధి, జులై 31,తరంగాలు :** యాకుబ్ పుర గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండలం అబ్బనీ కుంటలోని యాకుబ్ పురలో ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అనంతరం సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ ఈ యొక్క సర్వే ద్వారా పలు సమస్యలను విద్యార్థులు ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగింది.అదేవిధంగా గురుకుల పాఠశాలలో బాత్రూంలు సరిపోను లేవని ఉన్నటువంటి బాత్రూంలు శుభ్రం చేయడం లేదని విద్యార్థులు వాపోయారు. త్రాగడానికి మంచి నీరును సరఫరా చేసే వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తలేరని విద్యార్థులు అన్నారు. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభమై సుమారు రెండు నెలలు అవుతున్నప్పటికీ ఇంతవరకు బెడ్ షీట్లు రాక వర్షాలు పడినప్పుడు చలికి వణుకుతున్నామని విద్యార్థులు చెప్పడం జరిగింది. వర్షాకాలంలో కరెంటు పోయినప్పుడు కనీసం జనరేటర్ సౌకర్యం కూడా లేదని అన్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు బెడ్ షీట్లు అందించాలని మరియు గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు పెద్ద ఎత్తున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.